## -: తీర్మానామాలు :-

**జనవరి 23,24 తేదీలలో తిరుపతి లో జరిగిన సర్కిల్ కార్యవర్గ సమావేశములలో following తీర్మానములు unanimous గా ఆమోదించుట జరిగినది. కావున అందరు గమనములోనికి తీసుకోవలసినదిగా మనవి చేయుచున్నాము.**

1. **జీతములో రికవరి అయిన పేమెంట్స్:-** జీతములో రికవరి అయిన GPF,CCS loan instalment amounts, Bank loans, union subscriptions సంబంధిత ఆర్గనైజేషన్/సంస్థలకు ప్రతినెల 5వ తేదీలోపు చెల్లించవలసినదిగా కార్పొరేటు ఆఫీసు న్యూడిల్లీని డిమాండ్ చేయడమైనది.ఈ విషయములో చర్యలు తీసుకోవలసినది గా CHQ యూనియన్ ను సర్కిల్ కార్యవర్గము డిమాండ్ చేయుట జరిగినది. రికవరిఅయిన లోన్స్ యొక్క ఇన్ స్టాల్ మెంట్స్ సకాలములో చెల్లించక పోవటం వలన లోన్స్ పై వడ్డీ భారము అధికమగుచున్నది, GPF advances/withdrawal payments సకాలములో చెల్లించ బడుట లేదు. కారణం ఏదైనా నష్టపోయేది స్టాఫ్ మెంబర్స్ కావున వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా CHQ యూనియన్ ను కోరడమైనది.

2. **2012,న్యూరికగ్నిషన్ రూల్స్ లోని నాన్ ఎగ్జికూ టివ్ యూనియన్స్ గుర్తింపులో ఉన్న 50 % క్లాజును తొలగించ వలయును :-**
ప్రస్తుతము అమలులో ఉన్న 2012 న్యూరికగ్నిషన్ రూల్స్ లోని క్లాజు IV (5) ను తొలగించవలయును అనిసర్కిల్ కార్యవర్గము డిమాండ్ చేయుట జరిగినది. అనగా యూనియన్ ఎన్నికలలో ఏ యూనియన్ కైనా 50% పైబడి ఓట్లు వచ్చినట్లైతే ఆ యూనియన్ గుర్తింపు యూనియన్ గా కొనసాగును, రెండవ యూనియన్ కుగుర్తింపు ఉండదు. ఈ పద్ధతి కొనసాగినట్లైతే భవిష్యత్ లో యూనియన్స్ మధ్య గల ఐకమత్యమునకు విఘాతము ఏర్పడును. ఇది బి.ఎస్.ఎన్.ఎల్. సర్వైవల్ కు

పెద్ద సమస్యగా ఉందును.BSNLEUకూడఇదే రకమైనడిమాండ్ ను వారి ఆల్ ఇండియా మహాసభలలో చేయుట జరిగినది. కావున రానున్న యూనియన్ ఎన్నికలలో ఈ షరతును తొలగించ వలసినదిగా ఆల్ ఇండియా యూనియన్ ను సర్కిల్ కార్యవర్గము డిమాండ్ చేయుట జరిగినది.

3. Transfer పాలసీ-2019-20:-ఆంధ్రప్రదేశ్సర్కిల్ లో ప్రస్తుతము అమలు అగుచున్న సర్కిల్ transfer పాలసీ నే అనగా రూరల్ టెన్యూర్ 2సం॥ల పాలసీనే 2019-20 సం॥ము transfer పాలసీ గా కొనసాగించవలయును అని unanimous గా తీర్మానించడమైనది. కనుక 2019-20 సం॥మునకు మన సర్కిల్ లో అమలు అగుచున్న సర్కిల్ transfer పాలసీ యే కొనసాగును అని సభ్యులు అందరు గమనించ వలయును.

4. జిల్లా యూనియన్స్ కు ఇన్ చార్జీల నియమకం :- జిల్లా యూనియన్స్ పనితీరు మెరుగు పర్చె నిమిత్తం,సమస్యల సత్వర పరిష్కారం కొరకు, అనునిత్యం సంప్రదింపుల కొరకు సర్కిల్ యూనియన్ కు జిల్లాయూనియన్స్ మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవరించే అందుకు వీలుగా కమ్యూనికేషన్ గ్యాప్ ను రూపు మాపేందుకు జిల్లా యూనియన్స్ కు ఇన్ చార్జీలను నియమించాలని సర్కిల్ కార్యవర్గం unanimous గా తీర్మానించుట జరిగినది. కావున జిల్లా యూనియన్స్ ఇన్ చార్జీలతో అనునిత్యము సంప్రదింపులు కొనసాగించుచూ, అవసరములను బట్టి అనగా సమస్యల పరిష్కారంలో జిల్లా అధిపతులతో చర్చలు జరుపునపుడు,జిల్లాకార్యవర్గములుఏర్పాటు
చేసుకున్నప్పుడు జిల్లా యూనియన్స్ ఇన్ చార్జీల ను ఆయా జిల్లాలకు పిలిపించుకొని సంప్రదింపుల తో ముందుకు సాగా వలయును.సర్కిల్ కార్యవర్గ నిర్ణయమును అందరు గౌరవించి అమలు చేయవలసినదిగా కోరుచున్నాను.జిల్లాల ఇన్ చార్జీల వివరములు.

1)విజయవాడ,తిరుపతి-కా॥ ఏ.నాగేంద్రబాబు, సర్కిల్ సహాయ కార్యదర్శి 2) గుంటూరు, ఒంగోలు - కా ॥ కె. పూర్ణచంద్ర రావు, సర్కిల్ సహాయ కార్యదర్శి 3) విశాఖపట్నం, విజయనగరం , శ్రీకాకుళం- కా॥ కె. కొండల రావు, సర్కిల్ యూనియన్ అధ్యక్షులు 4)అనంతపురం,కడప,కర్నూలు - కా॥టి.వి.రమణమూర్తి,ఫెడరేషన్ కార్యదర్శి,5)పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి,నెల్లూరు, సర్కిల్ ఆఫీసు-కా॥సిహెచ్. చంద్రశేఖరరావు,సర్కిల్ కార్యదర్శి. సర్కిల్ కార్యదర్శి మొత్తం 14 జిల్లాలకు బాధ్యత వహించును. సర్కిల్ యూనియన్ కంటే ముందు జిల్లా యూనియన్స్ ఆయా ఇన్ చార్జీలను సంప్రదించ వలసి యుండును. జిల్లా యూనియన్స్ ఎన్నికల సమయములో జిల్లాలో మెటీరియల్ తయారు చేయునపుడు ఎన్నికల సమయములో జిల్లాలు టూర్స్ చేయునపుడు ఇన్ చార్జీలను కోలుపుకొని వేళ్ళ వలయును. ఈ ఇన్ చార్జీలు అందరు సర్కిల్ లో ఎలక్షన్ కమిటీగా ఉండుదురు. సర్కిల్ యూనియన్ ఎలక్షన్ మెటీరియల్ తయారు చేయునపుడు ఈ ఎలక్షన్ కమిటీని సంప్రదించును.

5. యూనియన్Groupవాట్సప్స్/ఎస్.ఎం.ఎస్.లపైకమిటీ:-
యూనియన్ వాట్సప్ Groupలలో కొంతమంది జిల్లా కార్యదర్శిలు,నాయకులు పెట్టిన మెసేజీలు, కామెంట్స్, లెటర్సైపై తీవ్రమైన చర్చ జరిగినది. కొంతమంది పెట్టిన కామెంట్స్/లెటర్స్ పైజిల్లాకార్యదర్శిలు,తమ అసహనమును, అసంతృప్తిని,అభ్యంతరములను వ్యక్త పర్చెను. కొంతమంది కామెంట్స్ పెట్టే అవకాశము జిల్లా కార్యదర్శిలకు మాత్రమే ఉండవలయును అని, మరి కొంతమంది కో ఆర్డినేటర్స్ ను కూడ Groupలలో పెట్ట వలయును అని తెలియ జేసెను. April,2018విజయవాడ జరిగిన సర్కిల్ కార్యవర్గ సమావేశములో అభ్యంతర కరమైన, యూనియన్ కు నష్టము కలిగించే కామెంట్స్, మెసేజులు వాట్సప్Group లలలో పెట్ట

కూడదు అని తీర్మానం చేసినప్పటికి కొంతమంది ఇదే పద్ధతిని కొనసాగించు చున్నారు అని తెలియజేయుట జరిగెను.మన ప్రధాన కార్యదర్శి కూడ ఇదే రకమైన opinionను వ్యక్త పరచెను. SSA/Circle/CHQ unions కు ఏమైనా తెలియ జేయ దలిచిన మెయిల్స్ ద్వారతెలియ జేయవలయును గాని Group లలో పెట్ట కూడదు అని తెలియ జేసెను. అందరి opinins ను పరిగణలోనికి తీసుకున్న సర్కిల్ యూనియన్ ప్రస్తుతము ఉన్న పరిస్థితినే కొనసాగించ వలయును అని దీనిపై అధ్యాయనం చేసి రిపోర్టు ఇచ్చుటకు 1) కాII. కె. కొండల రావు, 2) కాII. కె. పూర్ణచంద్ర రావు , 3) కాII. జె.వి.రమణ లతో ఒక కమిటీ వేయుటకు సర్కిల్ యూనియన్ ప్రతిపాదించగా కార్యవర్గము దానికి unanimous గా ఆమోదం తెలియ జేసెను. కమిటీ రిపోర్టును అనుసరించి తదుపరి చర్యలు సర్కిల్ యూనియన్ ద్వారా తీసుకొన బడును.